ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
సెప్టెంబరు 27, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## తృతీయ వర్ధంతి



మీరు మా నుంచి దూరమై మూడేళ్లు కావస్తున్నప్పటికీ,
మీ జ్ఞాపకాలు నిత్యం మాతోనే పదిలంగా ఉన్నాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ...

**వార్తామిర్రర్ యాజమాన్యం**

# బీసీ కుల సంఘాల బహుజన వాదానికి పద్మశాలీల ముందడుగు

- తెలంగాణ రాష్ట్రంలో చివరి సీఎం రేవంత్ రెడ్డియే
- 2028 లో బీసీ లే ముఖ్యమంత్రి ... తీన్మార్ మల్లన్న
- కుల గణన ప్రక్రియ ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రమే నిర్వహించాలి.. ఆర్ కృష్ణయ్య..
- స్థానిక సంస్థల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలి: ఈటెల
- బీసీల ఐక్యతను బలగం సినిమాలోని కుటుంబంతో పోల్చిన. తీన్మార్ మల్లన్న
- బీసీల హక్కుల సాధనకై ఆర్ కృష్ణయ్య రాజీనామా చారిత్రాత్మకం.. యల్ రమణ..
- బడుగుల అడుగులకై నాడు బాపూజీ మొదలు నేడు పద్మశాలి సమాజం: బోల్ల శివ శంకర్
- ఉద్యమానికి బీసీలంతా ఐక్యం కాకుంటే బాపూజీ ఆత్మ క్షోభిస్తుంది... కందగట్ల స్వామి
- బీసీల ఆశయ సాధనకై పద్మశాలి చేనేతల అడుగులు.. గడ్డం జగన్నాథం..
- బీసీలంతా ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల్లో పైచేయి సాధించాలి.. కమర్తపు మురళి...
- బీసీల ఐక్యత కోసం అన్ని కుల సంఘాలతో జేఏసీ ఏర్పాటు.. కుల సంఘాల తీర్మానం.



హైదరాబాద్, వార్త మిర్రర్ : బీసీ కుల సంఘాల సమైక్యతకు బహుజన వాదానికి పద్మశాలీల ముందడుగు హర్షనీయమని , బడుగుల అడుగులకై నాడు బాపూజీ మొదలు నేడు యావత్ పద్మశాలీల సమాజం కదం తొక్కడం ఉద్యమానికి ఊపిరిఅని బీసీరాజకీయ ప్రజా ప్రతినిధులు కుల సంఘాల ఐక్యవేదిక ప్రముఖులు ముక్తకంఠంతో పేర్కొన్నారు గురువారం హైదరాబాద్ నారాయణగూడ పద్మశాలి భవనంలో అఖిలభారత పద్మశాలి రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ కుల సంఘాల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎమ్మెల్సీ ఎల్ రమణ, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, లతో పాటు 103 కుల సంఘాలకు పైగా ప్రతినిధులు, పద్మశాలి కుల పెద్దలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యతకు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ని ఏర్పాటు చేయాలని వారంతా తీర్మానం చేశారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఓసిల చివరి సీఎం రేవంత్ రెడ్డి అని రాబోయే 2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు బీసీల రాజ్యాధికారం కోసం బీసీ నాయకులంతా ఐక్యం కాకుంటే బలగం సినిమాలోనీ కుటుంబంల ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు క్షోభిస్తుందని అన్నారు రానున్న ఎన్నికల్లో బీసీ ఓట్లు లేకుండా ఓసీలు గెలుస్తారా అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే రానున్న ఎన్నికల్లో ఓసీలు నాకు ఓట్లు వేయకండి, మీరు కూడా నాల సవాల్ చేస్తారా బీసీ ఓట్లు లేకుండా మీరు గెలుస్తారా అంటూ ఓసి నాయకులకు వేదిక మీది నుండి రాజకీయ సవాల్ విసిరార్. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా బీసీలకు రాజ్యాధికారం దక్కలేదని ఒక్క మారు బీసీ ముఖ్యమంత్రి కాలేదని రాజ్యమేలుతున్నదంత ఓసి లేనని విమర్శించారు . 1952 నుండి 2023 వరకు ఐదు మంది బీసీలే ఎమ్మెల్యేలు కావడం బీసీల దౌర్భాగ్యం అని నేడు అసెంబ్లీలో 14 మంది ఓసి మహిళలు ఉన్నారని, ఇప్పటికైనా బీసీలంతా మేల్కొనాలని బీసీల రాజ్యాధికారం కోసం ఐక్యమై పోరాడుదాం అని తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు.

: కులగణన ప్రక్రి యను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్వహిం చుకుంటే మంచిదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొన్ని కులాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కేటగిరిలో ఉన్నాయని, ఓ రాష్ట్రంలో ఓసీ అనుకున్న కులం మరో రాష్ట్రంలో బీసీగా పరిగణిం చబడుతున్నందున, జనగణన సంపూర్ణం గా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టి కులాల వారీగా లెక్కలు బయటకు తీయాలని అభిప్రాయపడ్డారు. అలా చేస్తే కోర్టులు కూడా అడ్డు చెప్పే ఆస్కారం ఉండదని, తమిళనాడు ఇష్యూ గురించి చదివిన వ్యక్తిగా చెబుతున్నానన్నారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లా డుతూ.. ప్రస్తుతం మతం, కులం, జాతీయత దాస్తే దాగేవి కావని, ఎవరు ఒప్పు కున్నా ఒప్పుకోకపోయినా ఈ దేశంలో ఇంకా కులం అనేది ఉన్నదనేది వాస్తవ మన్నారు. అణగారిన జాతుల హక్కుల కోసం ఆర్. కృష్ణయ్య చేస్తున్న పోరాటాన్ని అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

### స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలి.. ఈటల...

స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఈటల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్కు తాము సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని పార్టీలు మొదట బీసీలకు సముచిత స్థానం కల్పించి చూపించాలన్నారు. తనకు తెలిసి ఈ దేశంలో మొట్టమొదటి సారి ఓబీసీల కేంద్ర మంత్రుల సంఖ్య ఎక్కువ ఉన్నది నరేంద్ర మోడీ కేబినెట్ లోనేనని చెప్పారు. తెలం గాణలో ఇప్పటివరకు ఓబీసీ ముఖ్యమంత్రి కాలేకపోయారన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే తాము ఓబీసీ వ్యక్తిని సీఎం చేస్తామని మోడీ ప్రకటన చేశారని ఈటల గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధనకై ఆర్ కృష్ణయ్య రాజీనామా చారిత్రాత్మకమని ఎమ్మెల్సీ ఎల్ రమణ పేర్కొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ నిర్మాణం చేసిన భవనంలో తొలి అడు గువేయడం హర్షణీయమన్నారు,. బీసీ హక్కుల సాధన కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బడుగుల ఆత్మగౌరవం కోసం తన పదవిని సైతం తృణప్రాయంగా విడిచిపెట్టిన మహానీయులు కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఆయన ఆశయ సాధనలో మేము సైతం పద్మశాలీలమని ఆయన పేర్కొన్నారు . బీసీల ఐక్యత కోసం నేడు ఏర్పాటు చేసిన సదస్సు తొలి నాంది అని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున బీసీ సదస్సులు ఏర్పాటు చేసి రాజ్యాధికారం దిశగా అడుగులు వేద్దామని బీసీ కుల సంఘ నేతలకు పిలుపునిచ్చారు.. బీసీల రాజ్యాధికార ఉద్యమానికి బీసీలంతా ఐక్యం కాకుంటే బాపూజీ ఆత్మకు శోభిస్తుందని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి పేర్కొన్నారు. బీసీల ఐక్యత సాధన కోసం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారని ఆయన ఆశయ సాధనే ధ్యేయంగా పద్మశాలీలంతా బీసీ ఐక్య సాధనలో ముందు ఉంటారని ఆయన పేర్కొన్నారు. బీసీల రాజ్యాధికార ఆశయ సాధనకై పద్మశాలీలంతా ఐక్యతతో కలిసి పోరాడుదాం అని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా ఉండి తమ వాటా సాధించుకుందామని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 103 కుల సంఘాలకు పైగా బీసీ సంఘాలు సమిష్టిగా ఉండి మన హక్కులు సాధించుకుందామని ఆయన పేర్కొన్నారు. 13 కుల సంఘాలకు పైగా పాల్గొన్న కుల సంఘాల నేతలు బీసీల రాజ్యాధికారం కోసం ఒక జేఏసీని ఏర్పాటు చేద్దామని తీర్మానం చేశారు నాయకులంతా బీసీల అణిచివేతకు గురవుతున్నారని బీసీలంతా ఐక్యంగా ఉండి బీసీ రాజ్యాధికార సాధన కోసం కృషి చేద్దామని వారంతా పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముందు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలు సాధించుకుందామని నినాదాలు చేస్తూ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవ్వారి భాస్కర్ వాసాల రమేష్ , బోనం పుర్మిల వనం, దుశ్యాంతల గుంటక రూప కందగట్ల బిక్షపతి, వనం విశ్వనాథం గుర్రం శ్రవణ్ జే ల్లా నరేందర్, బిల్ల దీపిక బొమ్మ ప్రవల్లిక కొక్కుల దయానంద్, మెతుకు సత్యం, సినిమా హీరో వైభవ్, డాక్టర్ మమత, బొమ్మ అమరేందర్, చిన్ని రాకేష్, విజయలక్ష్మి 103 పైగా కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

వార్త మిర్రర్,ప్రత్యేక ప్రతినిధి : తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరాంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన చిట్యాల ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరి రావు అన్నారు. గురువారం గడియ గౌరారం శివ మాచి రజక సహకార సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ ఉజ్జని లక్ష్మీ విద్యాసాగర్ రావు, ప్రముఖ పత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్ రాములు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని, ప్రభుత్వం తరఫున అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జక్కుల వెంకటయ్య, బుజ్జిని రఘు రామారావు, ఆదిరాల కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ స్వాతిగిరి, గునిమోని కొండల్ యాదవ్, నరేందర్ రావు, గునిమోని సైదులు, వడ్డేమోని కృష్ణయ్య లు పాల్గొన్నారు. గడియ గౌరారం గ్రామ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

## ఫార్మా సిటీ ఉందా.. లేదా?



ఆరోపించారు. ఫార్మాసిటీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలనే కాకుండా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని కూడా మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ ఫార్మాసిటీని రద్దు చేసి రైతులకు భూమిని తిరిగి ఇస్తామని హామీ ఇచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మా సిటీని రద్దుచేస్తున్నామని, ఆ స్థానంలో ఫార్మా విలేజీలు, ఫార్మా క్లస్టర్లు ఏర్పాటుచేస్తామని అనేక వేదికలతోపాటు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని గుర్తుచేశారు. ఫార్మాసిటీ రద్దు విషయంలో మాయమాటలతో మభ్యపెట్టి, అనేక ఆర్థిక అవకతవకలకు, భూదందాలకు ప్రభుత్వం తెరలేపుతున్నదని విమర్శించారు. హైదరాబాద్ ఫార్మాసిటీ పేరు మార్చి ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సిటీ అని రకరకాల కొత్త పేర్లను తెరపైకి తెచ్చి అతి పెద్ద కుంభకోణానికి కాంగ్రెస్ సరార్ సెచ్ వేసిందని ఆరోపించారు. సరార్ చేస్తున్న ఈ మాయాజాలం రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే అర్థమైందని పేర్కొన్నారు.

### హైకోర్టు ముందు వాస్తవాలు దాచే కుట్ర

కాంగ్రెస్ పార్టీ చేసిన భూసేకరణ చట్టం ప్రకారం ఫార్మాసిటీ భూములను ఇతర అవసరాలకు వాడుకునే అవకాశం లేనేలేదని తెలిసిన తర్వాత కూడా వాటన్నింటినీ తుంగలో తొకి హైకోర్టు ముందు వాస్తవాలను దాచే కుట్ర చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్టు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సహా పలు మీడియా సమావేశాల్లో సీఎం, మంత్రులు ప్రకటించిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కాగితాలపైన హైదరాబాద్ ఫార్మాసిటీని రద్దు చేయడం లేదనే మాట చెప్తూ మరోవైపు తమ భూదందాల కోసం అదే స్థానంలో పేర్లు మార్చి ఫార్మాసిటీ భూములను అప్పనంగా వాడుకునే కుతంత్రం నడుస్తున్నదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 14 వేల ఎకరాల్లో రూ. 64 వేల కోట్ల పెట్టుబడులతో ఫార్మా సిటీని ప్రతిపాదించినట్టు కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి కోసం హైదరాబాద్ ఫార్మాసిటీకి భూములు ఇచ్చి ముందుకు వచ్చిన వేలాదిమంది రైతులకు తమ భూమిని ప్రభుత్వం ఏ విధంగా ఉపయోగిస్తున్నదో తెలుసుకునే హకు ఉన్నదని స్పష్టం చేశారు. సదుద్దేశంతో ఇచ్చిన భూములను దుర్వినియోగం చేస్తామంటే కుదరదని, ముఖ్యమంత్రి, తన కుటుంబ సభ్యులు ఆ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటామంటే చూస్తూ ఊరుకోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. ఫార్మాసిటీ తాము ప్రతిపాదించిన 14 వేల ఎకరాల్లో ఉండాలని, లేదంటే రైతులకు వారిచ్చిన భూములను తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన అవినీతి విధానాలను, అసంబద్ధ ప్రకటనలను పకన పెట్టాలని సూచించారు. రాష్ట్రాన్ని ఫార్మా క్యాపిటల్ ఆఫ్ వరల్డ్ గా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టును యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టును, న్యాయమూర్తులను రేపు కోర్టులో సమర్పించే అఫిడవిట్ లేదా వినిపించే వాదనల ద్వారా మోసం చేయడానికి ప్రయత్నిస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## మన విద్యార్థి స్థానికుడు కాదా..?


వనస్థలిపురంలోని దుర్గాసాయినగర్‌కు చెందిన చేపూరి అవినాశ్‌ను రాష్ట్ర కోటా కింద డెహ్రాడూన్ సైనిక పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆ విద్యార్థి 8 నుంచి 10 తరగతుల వరకు డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ స్కూల్‌లో చదివాడు. తర్వాత తెలంగాణకు వచ్చి ఇంటర్ పూర్తిచేశాడు. ప్రస్తుతం ఎంబీబీఎస్, బీడీఎస్ మెడికల్ కౌన్సిలింగ్‌కు సంబంధించిన స్థానికత జీవో 33 ప్రకారం రెండేళ్లు బయటి రాష్ట్రంలో చదివినందున అవినాశ్ స్థానిక కోటాకు అనర్హుడని అధికారులు తేల్చారు. వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదవలేదు కాబట్టి 85 శాతం స్థానిక కోటా వర్తించదని చెప్పారు. దీంతో అవినాశ్ హైకోర్టును ఆశ్రయించాడు. రెండేళ్లు బయట చదివిన విద్యార్థిని లోకల్ అభ్యర్థిగా గుర్తించలేమని యూనివర్సిటీ తరఫు న్యాయవాది చెప్పడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ ఈ విషయంపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడి.. వివరాలు తెలియజేయాలని ఆదేశించింది.

### పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులివ్వండి

సర్పంచ్‌లకు వేతన బకాయిలున్నాయని, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు ఎనిమిది నెలలుగా గౌరవ వేతనాలు అందడం లేదని వివరించారు. అక్టోబరులో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులను సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, "పంటల సాగులో మేటిగా.. దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచింది. ధాన్యం ఉత్పత్తిలో నంబర్ వన్ స్థానంతోపాటు పత్తి ఉత్పత్తిలో మూడోస్థానంలో నిలవడం గర్వకారణం" అని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఇదంతా ఏదో మంత్రం వేస్తేనో.. మాయ చేస్తేనో జరిగింది కాదని, కేసీఆర్ తొమ్మిదేళ్ల కృషితో సాధించిన ఘనత అని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

# జాతీయ క్రీడలకు బీ రెడీ

- 2027లో రాష్ట్రంలో నిర్వహణకు సిద్ధం కావాలి
- తదనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన
- అమరావతిలో అతిపెద్ద స్టేడియం.. త్వరలో క్రీడా పాలసీ
- క్రీడా హబ్‌గా తిరుపతి, అమరావతి, విశాఖపట్నం
- ఆటలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు
- స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల పూర్తికి చర్యలు
- శాప్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62కు పెంపు
- త్వరలోనే రాష్ట్రంలో క్రీడలకు నూతన పాలసీ
- క్రీడాశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి, సెప్టెంబరు 26 : క్రీడారంగానికి తిరిగి ప్రోత్సాహం అందించాలని, 2027లో జరిగే జాతీయ క్రీడలను మన రాష్ట్రంలో నిర్వహించే లక్ష్యంతో సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు పిలుపునిచ్చారు. యువజన సర్వీసులు, క్రీడల శాఖపై సచివాలయంలో సీఎం చంద్రబాబు గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరావతిలో క్రీడలకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని అన్నారు. అమరావతిలో అతిపెద్ద క్రీడా స్టేడియం నిర్మాణం చేపడతామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు ఆయన అంగీకరించారు. అందరికీ అందుబాటులో ఉండేలా వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రామ స్థాయిలో ఆటల మైదానాలు, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాలు, జిల్లా స్థాయిలో క్రీడాభివృద్ధి సంస్థలు, రాష్ట్ర స్థాయిలో హై పెర్ఫామెన్స్ సెంటర్లు, అకాడమీలు ఏర్పాటు చేస్తామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చామని చెప్పారు. తాము స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపడితే.. వైసీపీ సర్కారు అన్ని పనులూ నిలిపివేసిందని అన్నారు. నాడు ప్రారంభమై కొంతమేర పూర్తయిన వాటి నిర్మాణాలను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన 35 క్రీడా వికాస కేంద్రాల పూర్తికి రూ.23 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి ముందుకొస్తే, వాటికి వారి పేర్లు పెట్టుకునే అవకాశం కల్పించాలన్నారు. 2017లో రూపొందించిన క్రీడాపాలసీ 2022లో ముగిసినా వైసీపీ ప్రభుత్వం కొత్త పాలసీ రూపకల్పనపై చొరవ చూపలేదన్నారు. త్వరలోనే నూతన క్రీడా పాలసీని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పతకాల సాధనలో ఏపీ వెనుకబడి ఉందని, ఈ విషయంపై ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. తిరుపతి, అమరావతి, వైజాగ్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన ప్రాజెక్ట్ గాండీవ, పాంచజన్య, విజయ, స్పోర్ట్స్ నర్సరీస్ కార్యక్రమాలను తిరిగి పునరుద్ధరించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని స్టేడియాల్లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో క్రీడా అకాడమీల ఏర్పాటుకు స్థలాలు పొందిన వారితో సంప్రదింపులు జరిపి వెంటనే వాటి ఏర్పాటు పూర్తిచేసేలా చూడాలన్నారు. వారు ఆసక్తి చూపకపోతే కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలన్నారు. రాష్ట్ర సచివాలయలంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా చిన్నపాటి స్పోర్ట్స్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ల కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ స్పోర్ట్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. పోలీస్, యూనివర్సిటీ, ప్రైవేటు విద్యా సంస్థల గ్రౌండ్స్‌ను సామాన్య ప్రజలకు నిర్దేసిత సమయం వరకూ అందుబాటులోకి తేవాలన్నారు. సమావేశంలో క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## వీర వనిత చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వార్త మిర్రర్ శంషాబాద్ అణచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ఆత్మగౌరవ ప్రతీక హనీ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రతిఘటన పోరాటానికి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ అన్నారు. గురువారం కౌన్సిలర్ ఆయిల్ కుమార్ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్, మరియు షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ హాజరై వారు మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ పోరాట యోగ ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా వారు అందించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకుందామని అన్నారు. తెలంగాణ సామాజిక సాంస్కృతిక అస్తిత్వ ఉద్యమంలో స్వయంపాలన కోసం కొనసాగిన పోరాటంలో పెద్ద ఎత్తున బహుజనులు భాగస్వామ్యం కావడం వెనక నాటి వారి పోరాట స్ఫూర్తి ఇమిడి ఉన్నదని తెలిపారు. నేటి తరానికి చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్ ఆయిల్ కుమార్, ప్రవీణ్ గౌడ్, బద్రి నాయక్,వెంకటేష్ గౌడ్, లిమ్స్ హాస్పిటల్ అధినేత రామ్ రాజ్,నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భవనగిరి మండలం తాజ్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా డా, ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు భూమికోసం. భక్తి కోసం. వెట్టి చాకిరీ విముక్తి కోసం. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్ ముఖ్ లను, రజాకారులను గడగడ లాడించిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగించాలని తెలిపారు, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో. గ్రామ పంచాయతీ సెక్రెటరీ తాజ్పూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.

కల్వకుర్తి, ఊర్కొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి :-ఊర్కొండ మండలం తిమ్మనపల్లి గ్రామానికి చెందిన పాతర్ల నరసింహ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. గ్రామ బిజెపి నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వెంటనే స్పందించి తక్షణమే ఆర్థిక సాయంగా రూ”5000 రూపాయల అందచేయడం జరిగింది. కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండ గా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పరశురాం, నాయకులు మండల కార్యదర్శి శివుడు, గ్రామ అధ్యక్షుడు ముత్యాలు తిరుపతయ్య,రాములు,డి ఆంజనేయులు, పి.శ్రీను, జి.శ్రీను, జి.జంగయ్య, గొడుగు జంగయ్య, జిడ్డు కాశన్న ఆవుల వెంకటయ్య, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పాతర్ల సుదర్శన్,తదితరులు పాల్గొనడం జరిగింది.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ధ్యాప నిఖిల్ రెడ్డి

కల్వకుర్తి,ఊర్కొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన ఎల్.శివ శంకర్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయంగా రూ”5000అదేవిధంగా కాంగ్రెస్ యువ నాయకులు కంఠం శ్రీశైలం రూ” 3000 మొత్తం రూ”8000 కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అరిఫ్,సేవదళ్ మండల అధ్యక్షుడు గణేష్, కాంగ్రెస్ నాయకులు అశోక్, పెద్ద బక్కయ్య, నరసింహ్మా, అంజయ్య,శివ మరియు డిఎన్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 హాలో విద్యార్థి చలో విద్యార్థి మహా గర్జన జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ నేతలు




మిర్యాలగూడ సెప్టెంబర్ 26:- (వార్త మిర్రర్) ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మహాగర్జన పోస్టర్లు గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందన్నారు. 9 నెలలవుతున్న రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం వలన విద్యారంగంలో అనేక సమస్యలు పేరుకు పోతున్నాయన్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా రూ.8,225 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి, బకాయిలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు, అదేవిధంగా అదే భవనాల్లో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అరకొర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అద్దె భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, పెరిన ధరలకు అనుగుణంగా కాస్మోటింగ్ చార్జీలు పెంచాలని, యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియమించాలని కోరుతూ ఈనెల 27న విద్యార్థి మహాగర్జన ఇందిరా పార్క్ వద్ద ఉంటుందని విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో సైదానాయక్ లక్ష్మణ్, వెంకటేష్, రమేష్, జగన్, వీరన్న, నితిన్, ప్రీతం, పవన్, సోహను, రిషి, సాయి కృష్ణ, మోహన్, ధనుష్, సాయి మనోహర్, సాయి నితిన్ పాల్గొన్నారు.

## ఎర్రకుంట రహస్యాలు ఎవరికి ఎరుక..గుర్రాల రాంభూపాల్ రెడ్డి

### అసలు ఎర్రగుంట ఎన్ని ఎకరాలు..?

### అందులో ఎన్ని ప్లాట్లు చేశారు..?

### ఇప్పుడు కబ్జాలో ఉన్న ప్లాట్లు ఎన్ని..?




కల్వకుర్తి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి లో గత కొన్నిరోజులుగా జరుగుతున్న వివిధ అంశాల మీద కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూకల్వకుర్తి మున్సిపాలిటీలో ఎన్ జి ఒ కాలనీలోని ఎర్రకుంట వివాదంలో గత కొన్ని రోజులుగా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు మీద పేపర్లలో టీవీలలో సోషల్ మీడియాలో పెద్దఎత్తున వస్తున్న అవినీతి ఆరోపణల మీద ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఇరు పార్టీలకు ఉంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ లో ఉన్న చెరువులను కాపాడేటందుకు హైడ్రా అనే స్వతంత్ర సంపత్తి గల ఒక సంస్థను ఏర్పాటు చేసి చెరువులను కాపాడే దిశగా సాగుతుంటే స్థానిక నాయకులు మాత్రం చెరువులను కాపాడలేక పోతున్నారు. సమస్యను కనీసం ఎమ్మెల్యేకి లేదా జిల్లా అధికారులకు నివేదించలేకపోతున్నారు.అసలు ఎర్రగుంట ఎన్ని ఎకరాలలో ఉంది.అందులో ఎన్ని ప్లాట్లు చేశారు.ఇప్పుడు కబ్జాలో ఉన్న ప్లాట్లు ఎన్ని ఈ వివరాలు ప్రజలకు వివరించకుండా ఒకరి మీద ఒకరు బురద చల్లుకోవడానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు. కానీ నిజం ఏంటో ప్రజలకు తెలియడం లేదు మీరు కబ్జా చేశారు అంటే మీరు కబ్జా చేశారు అని ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు.ముందు ప్రజలకు పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేయండి ఇకనైనా రాజకీయాలు మానుకొని కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలను మేము హెచ్చరిస్తున్నాం అలాగే గత మున్సిపల్ కమిషనర్ వెంట పనిచేసిన ఒక బయటి వ్యక్తి కల్వకుర్తి మున్సిపాలిటీని మోసం చేస్తూ 30 లక్షల రూపాయలు దోచుకున్నాడని లెక్కలు చూపలేదని ప్రతిరోజు పేపర్లలో టీవీల్లో వస్తున్నా కూడా మున్సిపాలిటీలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కానీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కానీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు స్థానిక ఎమ్మెల్యే దృష్టిలోకి తీసుకు పోవాలసిన అవశ్యకత ఉంది. తొందరగా పూర్తి వివరాలు ప్రజలకు తెలపాల్సిన బాధ్యత మున్సిపాలిటీ కార్యాలయం మీద కూడా ఉంది.కాబట్టి తొందరగా నిర్ణయం తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి శాఖ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా పాలకూర రవి గౌడ్, మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ,బాబీ దేవ్ వివేకానంద,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా వీరనారి ఐలమ్మకు విప్లవ జోహార్లు.

కల్వకుర్తి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు అమరవీరుల స్తూపం వద్ద చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వీరనారి చిట్యాల ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తికి ప్రతీక అని తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనందరికీ ఆదర్శమని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఆమె స్మరణీయురాలని తెలిపారు. బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగ్యస్వామ్యం కావడానికి ఆమెనే స్ఫూర్తి అని వెల్లడించాడు. ఉద్యమ పోరాటంలో మహిళల పాత్ర అసమానమైనది చాటి చెప్పిన యోధురాలన్నారు. జయంతి సందర్భంగా ఆ మహనీయురాలిని స్మరించుకోవడం గొప్ప అవకాశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

కల్వకుర్తి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో కాసోజు అలివేలమ్మ అనే మహిళ అకస్మాత్తుగా మరణించింది.మృతి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు తక్షణమే ఆర్థిక సహాయం రూ”3000 రూపాయలు మృతురాలి కూతురు వసంత కు అందించారు. భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్ , వైస్ చైర్మన్ శ్యాం సుందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎముక రవి, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి,కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్,మాజీ వార్డ్ మెంబర్ మౌనిక మల్లయ్య,నాయకులు వడ్ల శివ,పెరుమల్ల శ్రీశైలం , ఎముక రాము,మదన శ్రీను,ఎముక గణేష్,రామస్వామి, యర పరుషరాములు,డొక్కా శ్రీశైలం, తోటపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

మంగపేట, సెప్టెంబర్ 26, వార్త మిర్రర్,



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మంగపేట సీనియర్ జర్నలిస్టుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ధర్మపురి శ్రీనివాస్ నిమ్మగడ్డ శ్రీనివాస్ అన్నారు. మంగపేట సీనియర్ జర్నలిస్టుల సమావేశం సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం స్వామి అధ్యక్షతన గురువారం మండల కేంద్రమైన మంగపేటలో జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం మంగపేట సీనియర్ జర్నలిస్టుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ధర్మపురి శ్రీనివాస్ ( సాక్షి ), నిమ్మగడ్డ శ్రీనివాస్ ( మన తెలంగాణ ), సభ్యులుగా ఇప్పలపల్లి రమేష్ ( వెలుగు ), అక్క పెల్లి రాజేష్ ( సివిఆర్ ), పల్లపు రమేష్ ( 6 ) లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండలంలోని సీనియర్ జర్నలిస్టులు కల్లెబోయిన శ్రీనివాస్, మేడ ఆదినారాయణ, ఏర్రం స్వామి, ఇసాక్, మార్త సాంబయ్య, మఠం రమేష్,కురిమిళ్ళ శ్యామ్, ఇప్పలపల్లి రమేష్, నల్లూరి మాధవ్, ఇప్పాళ నరేష్, వడ్లకొండ వీరయ్య, రఫీ, అక్కపల్లి నరేష్, పాల్గొన్నారు.




## రాయికల్ మండల విద్యాధికారికి టి ఆర్ టి ఎఫ్ సన్మానము

రాయికల్ మండల విద్యాధికారిగా పదవీబాధ్యతలు స్వీకరించిన శ్రీపతి రాఘవులు ని ( ఆర్ టి ఎఫ్) తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో నేడు ఘనంగా సన్మానించడం జరిగింది. నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీపతి రాఘవులు ఆధ్వర్యంలో మండల విద్యావ్యవస్థ మరింత ప్రగతి పథంలో ముందుకెళ్లాలని, ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లె చిన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఎలిగ్టెటి రాజకిశోర్, నాయకులు ముక్కెర శేఖర్, గుట్ట సత్యనారాయణ, కూరగాయల సురేష్, మేరుగు ప్రగతి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించిన బీసీ సంఘంల నాయకులు

కల్వకుర్తి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో బిసి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 28/09/2024, శనివారం రోజున కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం, ఎమ్మార్వో కార్యాలయం ముందు బిసి సమగ్ర కుల గణన మరియు స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ మహా ధర్నా కార్యక్రమం చేపట్టనున్న ధర్నా పోస్టర్లను కల్వకుర్తి పట్టణానికి చెందిన పలువురు బీసీ సంఘాల నాయకుల చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి మహాసభ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సింగం విజయ్ గౌడ్, పెద్దయ్య యాదవ్ , ఎముక జంగయ్య,గంగాధర్, దారమోని గణేష్, బన్నె శ్రీధర్ ,చిత్తాపురం అనిల్, గిరి నాయక్,భీమయ్య గౌడ్, శేఖర్ గౌడ్, రవి యాదవ్, రాజు ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మందమర్రి సెప్టెంబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రతి ఒక్కరు తమ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. గురువారం మండలంలోని అందుగుల పేట, మామిడి గట్టు, ఆదిల్ పేట్, సారంగపల్లి గ్రామాలలో స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రమదానం, పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా పారిశుద్ధ్య పనులలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతులు నూతన పద్ధతులు,కొత్త తరహా పంటలు పండించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26 రాయికల్ మండల అల్లీపూర్ గ్రామంలో అల్లిపూర్ అనుబంధ గ్రామాల రైతు మిత్ర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సభ్యుల సమావేశం రైతు వేదికలో పాల్గొని వారిని ఉద్దేశించి ప్రసంగించారు.రైతులు నూతన పద్ధతులు,కొత్త తరహా పంటలు పండించాలని,డిమాండ్ ఉన్న పంటల సాగు వైపు రైతులు ఆలోచన చేయాలని అదేవిధంగా అల్లిపూర్ రైతు మిత్ర ఫార్మార్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రైతు మిత్ర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారికి కొనుగోలు కేంద్రం కేటాయింపు విషయంలో జిల్లా కలెక్టర్,విప్ ఆడ్లూరి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. రుణ మాఫీ విషయంలో రైతులు ఆందోళన అవసరం లేదని, రైతులను రుణ విముక్తి చేయటం ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ప్రతినిధి గుణ శేకర్ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని ఉత్పత్తి అయిన కరెంట్ ను ప్రభుత్వానికి గానీ ఇతరులకు గాని విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం సమకూర్చుకోవచ్చునని తెలిపారు.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పొలాస , జగిత్యాల దత్తత గ్రామమైన అల్లీపూర్ లో "అధిక వర్షాల వానాకాలం పంటల సాంగులో చెపట్టవలసిన 4 యాజమాన్య పద్ధతులపై ' రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. డా. ఎన్. సాయినాథ్, వృత్తికా శాస్త్రవేత్తలు వరి, మొక్కజొన్న పంటలలో చెపట్టవలసిన ఎరువుల యాజమాన్యంపై క్లుప్తంగా వివరించారు.. శ్వేత, ఆర్ ఏ (ఎంటమాలజీ) మాట్లాడుతూ ముఖ్య పంటలలో చీడపీడల యాజమాన్యం వాతావరణ పరిస్థి పరిస్థితుల పద్ధతుల గురించి, ప్రస్తుత కాలానికి అనుకూలంగా చేసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. డా.డి.ఏ. రజినిదేవి, ఆర్థిక శాస్త్రవేత్త పంటల మార్కెటింగ్., ఎఫ్ పి ఓ ల మార్కెటింగ్ లో గల అవకాశాల గురించి వివరించారు. బి. శ్రీలక్ష్మి, టీఓ , జీకేఎంస్ టూ ఆర్ ఏ స్ నుండి పంపించు వాతావరణ బులిటెన్ పంపిస్తూ యాజమన్య పద్ధతులుల గురించి వివరించారు. జిల్లా వ్యవసాయధికారి వాణి మాట్లాడుతూ రైతులు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా వ్యవసాయంలో మార్పులు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ మాట్లాడుతూ రైతుల ప్రస్తుత వాతావరణ పరిస్థితలలో వరిపంటను ఆశిస్తున్న ఎండు తెగులు, బ్యాక్తిరియా నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం రైతుల తో కలిసి పంటపొలాల క్షేత్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అత్తినేని శంకర్, డైరెక్టర్లు బోజ్జ దేవేందర్ రావు, అత్తినేని రాజం, ఓరుగంటి రాజలింగం, తిరుమల శంకర్, కొండపల్క్ ల రత్నాకర్ రావు, ఎంబారి వెంకటేష్, పుప్పాల రాజిరెడ్డి,మేక్కొండ రాంరెడ్డి, సీఈఓ కొల్లూరి రాకేష్, కోర్డినేటర్ అనిల్, మండల నాయకులు అత్తినేని గంగారెడ్డి, తంగెల్ల రమేష్, కోల శ్రీనివాస్, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ129వ జయంతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26 నిజాం నిరంకుశత్వానికి ఎదురునిలిచి రజాకార్ల ఆగడాలకు అడ్డునిలిచి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పేద ప్రజల పక్షాన పోరాటం చేసి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో భూమి లేని నిరుపేదలకు లక్షల ఎకరాల భూమి పంచి పేదల గుండెల్లో నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మా.రాయికల్ పట్టణం లో గల చాకలి ఐల్లమ్మ విగ్రహం కు రజక సంగం అధ్యర్యంలో ఘనంగా జయంతి ని నిర్వహించారు ఇట్టి కారక్యంలో 4వ వార్డ్ కన్సిలర్ తురగ శ్రీధర్ మాట్లాడుతూ చాకలి ఐల్లమ్మ పోరాటం అందరికి స్పూర్తిదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమం లో రజక సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఇటిక్యాల లో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో గురువారము రోజున చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్నికణం ఐలమ్మ అని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు సామాల్ల వేణు, కాటిపల్లి గంగారెడ్డి, ఆదిరెడ్డి, కొల్లూరు వేణు, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, రొట్టె శ్రీధర్, మరిపల్లి శ్రీనివాస్ గౌడ్, కోడిపెల్లి స్వామి రెడ్డి, కుంట గంగారెడ్డి, వేల్పుల లక్ష్మణ్ ముత్తన్న, లక్ష్మయ్య, కొక్కు శేఖర్, కనపర్తి శ్రీనివాస్, రజక సంఘం అధ్యక్షులు మాదాసు గంగరాజు ఓరగంటి రాజేష్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఫేక్ మ్యాపులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

### దళారుల చేతిలో నష్టపోకుండా చర్యలు చేపట్టండి




మందమర్రి సెప్టెంబర్ 26 :వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలో కొంతమంది గత 15 రోజులుగా ఫేక్ మ్యాపులను తయారు చేసి, దానిని సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పట్టణంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్, ఎన్జీవో కే భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పట్టణంలోని రాజీవ్ నగర్, ఊరు మందమర్రి లోని చెరువు దగ్గర భారీ ఎత్తున పాఠశాలను నెలకొల్పారని, దాంతోపాటు చుట్టుపక్కల సైతం కొన్ని కుటుంబాలు నివసిస్తున్నాయని, కొంతమంది బిల్డర్ల కారణం చేత అక్కడ నివసించే కుటుంబాలకు సర్వే నెంబర్ లపై సరైన అవగాహన లేదని తెలిపారు. దీనిని అనుకూలంగా మార్చుకొని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలన్నీ చెరువు పరిధిలో ఉందంటూ ఫేక్ మ్యాప్ తయారు చేసి, కొంతమంది భయభ్రాంతులకు గురి చేస్తూ, డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాల విషయంలో ఫేక్ మ్యాప్ పెట్టడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో గత 15 రోజుల ఇదే విధంగా జరుగుతుందని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాలకు సంబంధించిన ఆధారాలతో వారికి వివరాలు తెలిపినప్పటికీ వారిలో ఎలాంటి మార్పులు లేదన్నారు. ఇటువంటి వారి వైఖరి వలన ఇక్కడున్న కుటుంబాలు మానసికంగా ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు చొరవ చూపి, చెరువులో ఉన్న పాఠశాల చర్యలు తీసుకొని, మిగతా వారికి సంబంధిం చిన సర్వే నెంబర్లు, వాటికి సంబంధించిన ఆధారాలు తెలియజేసి, వారు ఏ విధంగా దళారుల చేతుల్లో నష్టపోకుండా వెంటనే స్పందించాలని కోరారు. కాగా పాఠశాల భవనం వ్యవహారంపై విద్యార్థులతో విలేకరుల సమావేశం నిర్వహించడం ఏమిటని పలువురు పాఠశాల యాజమాన్యం తీరును ప్రశ్నిస్తున్నారు. భవనానికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే పాఠశాల యజమాన్యం చూసుకోవాలి తప్ప, అందులో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ఎంతవరకు సమంజసమని, దీనిపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి

### కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



మందమర్రి సెప్టెంబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి భారతీయ జనతా పార్టీ(బిజెపి)జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పై కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తిగతంగా విమర్శలు చేయడం మానుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పల్లి రాకేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, నస్పూర్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్రె చక్రవర్తి లు సూచించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ముందుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పై కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా సేవే ధ్యేయంగా ఆయన జిల్లాలో పనిచేస్తున్నారని, జిల్లాలో బిజెపి పార్టీకి, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ కు ఎనలేని ఆదరణ, అభిమానం పెరిగిందని, అది మింగుడు పడకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ పై వ్యక్తిగతంగా ఆరోపణ చేస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి రాగా నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ నాయకులు అనేక హామీలు ప్రజలకు ఇచ్చి ఓట్లు దండుకున్నారని, గెలిచాక ఆ హామీలను మరిచిపోయి, ప్రజల ఆలోచనలు మళ్ళించడం కోసమే బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ను విమర్శించడమే అజెండాగా పెట్టుకొని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రతిపక్ష హోదాలో అధికారపక్షాన్ని నిలదీసే బాధ్యత ప్రజలు తమకి ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నేతలు అసత్య ఆరోపణలు, విమర్శలు మానుకొని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చడమే ఎజెండాగా పెట్టుకొని, పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగపల్లి వెంకటేశ్వరరావు, ముదాం మల్లేష్, బింగి ప్రవీణ్, రాకేష్ రైన్వా,రెడ్డిమల్ల అశోక్, సదానందం, కాశెట్టి నాగేశ్వరరావు, నాగుల రాజన్న, పచ్చ వెంకటేశ్వర్లు, బోయిని దేవేందర్, ఆర్నకొండ శ్రీనివాస్, గాజుల ప్రభాకర్, పురెల్ల రాజమౌళి, జాడి నరేందర్, చిరంజీవి, ఎల్కపల్లి పవన్, యాదగిరి సురేష్, బూర్ల అజయ్, రవీందర్, మెండు తిరుపతి, మధు రైన్వా లు పాల్గొన్నారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

సంస్థాన్ నారాయణపుర్, సెప్టెంబర్ 26( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాథశేశ్వరి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం మాట్లాడుతు భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం భూస్వాములు, దొరలను ఎదిరిస్తూ వారి బానిస శంకల్లనుంచి విముక్తి పొందటానికి తాను ఎంతో మనోధైర్యం తో ఎదిరించటం జరిగింది. కావున వీరనారి ఐలమ్మ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకెల్లాలని ఉపన్యాసం చేసారు. అదేవిదంగా లైబ్రరీ మంగ్య నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు దైర్యంతో ఉండాలని ఇలాంటి సంఘ సేవకులను ఎల్లపుడు స్మరించుకుంటూ మీ భవిష్యత్ కు మంచి పునాది వేసుకొని స్థిరపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ లు నాన్ టీచింగ్ స్టాఫ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



### రత్న జానకిని అభినందించిన కలెక్టర్.

మందమర్రి సెప్టెంబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రముఖ రచయిత,కవి సోత్కు రత్న జానకినీ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ను లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సొతుకు సుదర్శన్ దంపతులు, మరియూ లయన్స్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అక్టోబర్ ఒకటో తేదీన వయో వృద్ధుల దినోత్సవం ను పురస్కరించుకొని ఈనెల 25 నుండి 30 వరకు చదువు రాని వారికి వృత్తి విద్య కోర్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మందమర్రి లైన్స్ క్లబ్ సెక్రటరీ రత్న జానకి రచించిన బుక్స్ ను కలెక్టర్ కు చూపించడం జరిగింది. ఆమె రచనలును కలెక్టర్ అభినందించి మాట్లాడారు... తెలంగాణ ఆంధ్ర ,తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో అవార్డులు పొంది హైదరాబాదు రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించ బడడం సంతోషకరమైన విషయమని అన్నారు. లైన్స్ క్లబ్ సెక్రటరీగా ఉంటూ పేద ప్రజలకు సేవ చేస్తున్నారని,రాబోయే రోజుల్లో మరిన్ని రచనలు, కవితలు రాయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చదువుకొని రత్న జానకి లగ ఎదగాలని ఆకాంక్షించారు. ఆమె రచించిన పుస్తకాలను ఎగ్జిబిషన్లో పెట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



### సిపిఎం నాయకుడు డేగల నరసయ్యకు ఘన నివాళులు

మందమరి సెప్టెంబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ, సిఐటియు యూనియన్ లో నిరంతరంగా పనిచేసిన డేగల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం పట్టణంలో నరసయ్య భౌతికకాయానికి సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. నరసయ్య పార్టీవదేహానికి సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వి నర్సింహారావు ఎర్రజెండా కప్పి, జోహార్లు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ, సిఐటియు నాయకులు మాట్లాడుతూ, డేగల నరసయ్య ఆశయాలను నెరవేర్చే విధంగా ఆచరణలోకి తీసుకొని సిపిఐ, సిఐటియు నాయకత్వం పనిచేస్తూ, నరసయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో సిపిఐ, సిఐటియు నాయకులు రామగిరి రామస్వామి, ఎస్ వెంకట స్వామి, గోమాస ప్రకాష్, అల్వాల సంజీవ్, బొజ్జ కుమారస్వామి లు పాల్గొన్నారు.



### మా ఊరు సేవా సంఘం
### ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

మందమర్రి సెప్టెంబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం జిల్లా నాయకుడు పాలమాకుల భీమ్ సేన్ ఆధ్వర్యంలో గురువారం పదిమంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం, భీమ్ సేన్ లు మాట్లాడుతూ, ప్రతి నెల మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలను గుర్తించి,వారికి సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి, సంఘం ఆధ్వర్యంలో పేదవారికి సహాయం చేయాల్సిందిగా కోరారు.



### ఘనంగా ఎస్పీ బాలు వర్ధంతి వేడుకలు

మందమర్రి సెప్టెంబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం నాలుగో వర్ధంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో మంచిర్యాల జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సిరికొండ బోసు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప గాయకుడు ఎస్పీ బాలు అన్నారు. 45 వేలకు పైగా పాటలు పాడి అందరినీ అలరించిన గొప్ప గాయకుడు అని మళ్లీ జన్మంటూ ఉంటే గాయకునిగానే పుట్టాలంటూ ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు గాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గాయకులు, నిర్వాహకులు భవాని,రజిత, జయమని,పోలు సంపత్, సుధాకర్, గద్దల బానయ్య, కొండకూరి రాజు,కొమురయ్య , గురువయ్య,ఖాదర్, పాల్గొన్నారు.



### ఐలమ్మకు విప్లవ జోహార్లఆర్పించిన సిపిఎం నాయకులు

మిర్యాలగూడ , సెప్టెంబర్ 26:-( వార్త మిర్రర్) తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి సభ స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేశం ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం లో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అండతో ఐలమ్మ తన భూమిని కాపాడుకోవడం కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పిలుపుమేరకు ఎర్రజెండా చేతబట్టి పాలకుర్తి గ్రామంలో చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి నైజం అరాచకాలను, తిప్పికొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, సామాజికవర్గ ప్రజలసమస్యల పరిష్కారం కోసం ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను ఏకం చేసి పోరాటం చేయడమే, ఐలమ్మకు ఘన నివాళి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, 6 గ్యారంటీలను అమలు చేయాలని, వృత్తిదారులకు సంక్షేమ పథకాల ద్వారా వ్యక్తిగత రుణాలు ప్రతి ఒక్కరికి 10 లక్షలు ఇవ్వాలని , అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రిటైర్డ్ సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, వినోద్ నాయక్, సీనియర్ నాయకులు, పగిడోజు రామూర్తి, నాయకులు నాగేంద్రప్రసాద్, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, కోడిరెక్క మల్లయ్య, పాదురి గోవర్ధన, నాగేశ్వర్రావు, చౌగాని వెంకన్న, నాగరాజు, రామారావు పాల్గొన్నారు.

# కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న కార్మిక సంఘాలు

మందమర్రి సెప్టెంబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

లాభాల వాటాపై కొన్ని సంఘాలు ఉద్యోగులను రెచ్చగొడుతూ, తప్పుదోవ పట్టిస్తున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, కేంద్ర కమిటీ కార్యదర్శి అక్బర్ అలీ లు ఆరోపించారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో గురువారం ఉదయం మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ బ్రాంచ్ లా సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి కేంద్ర కమిటీ కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు బ్రాంచ్ లలో సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిస్తామని, పిట్ కమిటీ నాయకులు కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యలు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో బ్రాంచ్ నాయకత్వానికి తెలియపరచాలని సూచించారు. మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, లాభాల వాటాపై ఉద్యోగులకు వాస్తవాలు తెలిసేలా వాల్ పోస్టర్ల ద్వారా కార్మికులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా లాభాల వాటా ఒక్కొక్క మాస్టర్ కి ఎంత చెల్లిస్తారు, సర్ఫేస్, విభాగల వారికి ఎంత చెల్లిస్తారు తెలిపే విధివిధాలను త్వరలో ఖరారు చేస్తామని తెలిపారు. ఏఐటియుసి కార్మికుల మేలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని, వాస్తవాలు తెలువకుండా ఉద్యోగులను రెచ్చగొట్టడం సరైనది కాదన్నారు. కార్మికులు యూనియన్ పై నమ్మకంతో గుర్తింపు సంఘంగా అవకాశం ఇచ్చారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని తెలిపారు. అనంతరం ఏరియాలోని కేకే 5 గనికి చెందిన కొంతమంది ఉద్యోగులు యూనియన్లు చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం కేకే 5 గని మైనింగ్ స్టాఫ్ కార్మికుడు, సీనియర్ మైనింగ్ సర్దార్ బానోతు నాగేశ్వరరావు ను యూనియన్ ఏరియా



ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా యూనియన్ కార్యాలయంలో సాయంత్రం నిర్వహించిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, లాభాల వాటాపై 2009 నుండి 2023-24 వరకు వాస్తవాలు, లాభాలను చార్ట్ ద్వారా కార్మికుల ముందు ఉంచడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంఘాలు పనికట్టుకొని ఏఐటీయూసీ ని విమర్శించడం సరైన కాదని, వారి మాటలను కార్మికులు నమ్మవద్దని కోరారు. లాభాల వాటా ఏఐటీయూసీ యూనియన్ సాధించిన హక్కు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, నాయకులు తిరుపతి గౌడ్, ఆర్నకొండ ఆంజనేయులు, వెంకటస్వామి, బానయ్య, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు,నాయకులు పాల్గొన్నారు.



## బహుజన ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

### చాకలి ఐలమ్మ జయంతి రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేష్

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 26 (వార్త మిర్రర్) గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచారని తెలంగాణ రాష్ట్ర చాకలి ఐలమ్మ 129వ, జయంతి రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేష్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రాజాపేట లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలిసేలా పాఠ్యాంశాలలో కొనసాగించాలన్నారు.ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కల్పించామని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో చాకలి ఐలమ్మ చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రాజపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించరు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ నాయక్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, నమిల కేదారి, దాచేపల్లి శ్రీనివాసులు, రాజాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, సట్టు నానీ, బిర్రు సురేష్, సట్టు సిద్ధులు, సంగెం మధు, కనకయ్య, అకిరెడ్డి రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి

కల్వకుర్తి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామానికి చెందిన ఏకుల అర్జున్ తండ్రి మల్లయ్య కుటుంబం గత కొంత కాలంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న విషయాన్ని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అండగా ఉంటు వారికి జీవనోపాధి కల్పనకై తక్షణ సహాయంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ.43,000 (నలభై మూడు వేల) రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఎల్లపుడూ ఐక్యత ఫౌండేషన్ సేవలు అందుబాటులో ఉంటాయనినియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు బండోని పల్లి గ్రామస్తులు రవి,ఉపేందర్, నరేష్ లతో పాటు పాల్గొన్నారు.




## స్వచ్ఛత ఈ సేవా ఆర్పీలతో ప్రతిజ్ఞ చేపించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 26చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నందలి మహిళా ఆర్పిలకు వారు చేసే ముఖ్యమైన కర్తవ్యాన్ని చెత్త పరిసర ప్రాంతాల్లో వేయకుండా స్వచ్ఛ ఆటోకు మాత్రమే వేసేటట్లు మీరు వార్డుల్లో మహిళా సంఘాలకు తెలియపరచాలని అన్నారు.చుట్టుపక్కల ప్రదేశాలు గృహ నివాసాలు శుభ్రంగా ఉండేటట్లు మహిళలకు తెలియచెప్పి రోగాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని మీతో పాటు మరొక 100 మందికి ఈ ప్రతిజ్ఞ చేయించాలని సంఘ అధ్యక్షులకు,ఆర్పిలకు చైర్మన్ వెన్ రెడ్డి రాజు దిశా నిర్దేశం చేశారు. వారితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి ఈ ప్రతిజ్ఞకు 100కు100% కట్టుబడి ఉండాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండమీది మల్లేష్, సుల్తాన్ రాజు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, డాక్టర్ సుమన్ కళ్యాణ్ గారు, మున్సిపల్ అధికారులు ఆర్పీలు పాల్గొన్నారు



## కిశోర బాలికలు, సమతుల ఆహార ప్రాధాన్యతను పాటించాలని కోరిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మమత

మిర్యాలగూడ సెప్టెంబర్ 26:- (వార్త మిర్రర్) కిషోర బాలికలు సరైన పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత కోరారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని చిల్లాపురం సెక్టార్ శ్రీనివాసనగర్మోడల్ స్కూల్, దుబ్బతండ గురుకుల పాఠశాలలో గురువారం కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మమత మాట్లాడుతూ కిశోర బాలికల ఆరోగ్యం గురించి వారు సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వివిధ రకాల పోషకాలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు,ప్ చిరుధాన్యాలు తీసుకోవాలని, సమతుల ఆహారం ప్రాధాన్యత ను పాటించాలని వివరించారు. అదేవిధంగా రక్తహీనత వలన కలిగే నష్టాల గురించి వివరించి, బాలికలు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అదేవిధంగా బాల్యవివాహాల, చదువు ప్రాముఖ్యత గురించి మాట్లాడడారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఆర్.వాణి, అంగన్వాడీ టీచర్స్ భవాని, సక్కు, పద్మ, వైద్యారోగ్య శాఖ రెహానా, జయరాణి, రూప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థులు గంజాయి తాగుతారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి... ఓయూ బీఆర్ఎస్వీ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 26..... గురువారం ఒక సభలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థులు గంజాయి అమ్ముతున్నారని గంజాయి తాగుతున్నారని విద్యార్థుల పైన అనుచిత వ్యాఖ్యలు చేసి విద్యార్థులను అవమానించిన రేవంత్ రెడ్డి వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ ఓయూ బీఆర్ఎస్వి నాయకులు, ఇంజినీరింగ్ విద్యార్థులు ,ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.తెలంగాణ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసించిన అనేకమంది ప్రపంచవ్యాప్తంగా భారతదేశ వ్యాప్తంగా ప్రముఖ సీఈవోలుగా అనేక డ్యాములు ప్రాజెక్టులు నిర్మించడంలో నిర్వహణలో తెలంగాణ ప్రాంతంలో చదివిన ఇంజనీరింగ్ విద్యార్థలదే పై చేయి అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గ్రహించాలన్నారు.ఈ కార్యక్రమంలో లో రాష్ట్ర కార్యదర్శి ,జంగయ్య ,బీఆర్ఎస్వీ నాయకులు నాగేందర్ కోదాటి,అవినాష్ ,శ్రీకాంత్ ,సుష్మా ,రియా ,అక్షిత ,విజయ్, సాయి,మనోజ్ పాల్గొన్నారు.




## ఈ నెల 27 హాలో విద్యార్థి చలో విద్యార్థి మహా గర్జన జయప్రదం చేయండి

దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ::భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శి లు రామావత్ లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది తొమ్మిది నెలలు అవుతున్న రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం వలన విద్యారంగంలో అనేక సమస్యలు పేరకపోతున్నాయి తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలి మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 8225 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి,బకాయిలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది, అదేవిధంగా అదే భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అరకర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అద్దె భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి,పెరిన ధరలకు అనుగుణంగా కాస్మోటింగ్ చార్జీలు పెంచాలి యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియమించాలని ఈనెల 27వ తేదీన విద్యార్థి మహా గర్జన ఇందిరా పార్క్ వద్ద ఉంటుంది కావున విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం అని అన్నారు కార్యక్రమంలో వాణిశ్రీ,జ్యోతి,అనూష, అమృత, మంజుల,హాసిని, తదితరులు పాల్గొన్నారు



## ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపాలన కొనసాగిస్తాం

మిర్యాలగూడ, సెప్టెంబర్ :- 26 (వార్త మిర్రర్) తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్ముఖ్లు, రజాకార్లను గడగడ లాడించిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలను కొనసాగించాలనీ అన్నారు.నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు,బడుగుబలహీనవర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను ఘోసపెట్టారని ఈ పరిస్థితులలో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి లోని మహిళా విశ్వవిద్యాలయానికి వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని అదే విధంగా చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి గౌరవించడం జరిగిందని .. చాకలి ఐలమ్మ స్ఫూర్తి తో మా ప్రజా పాలన కొనసాగిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల, బ్రదర్స్ పాల్గొన్నారు.



ఫోటో రైటర్ : తహసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న రాష్ట్ర అధ్యక్షులు సట్టు తిరుమలేష్ .

### - చాకలి ఐలమ్మ జయంతిని నిర్లక్ష్యం చేసిన వారిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

### - రాష్ట్ర అధ్యక్షులు సట్టు తిరుమలేష్ డిమాండ్

రాజాపేట, సెప్టెంబర్ 26(వార్త మిర్రర్):

చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని 129 వ, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా రజకులు అన్ని పార్టీల నాయకులతో కలిసి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు మహాత్మా గాంధీ కూడలి వద్ద నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతిలో ముఖ్య నాయకులు సట్టు తిరుమలేష్ సాకలి ఐలమ్మ ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా మూడోసారి అవకాశం ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాల్గొన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గ్రామ పెద్దలు సట్టు తిరుమలేశు, రజక సంఘం నాయకులు సంగెం మధు, ఎస్. సిద్దులు, ఐరన్ పరశురాం, సంగం అంజి, సంఘం కుమార్, వరుమడ్ల కనకయ్య, వరిమడ్ల కనకరాజ్, సంఘం వేణు, సట్టు నాని, ఐరేణి నవీన్, ఎర్రోకుల నాగార్జున, గౌటి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీనివాస్, నెమలి కేదారి, ప్రవీణ్ కుమార్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఐలమ్మ జయంతి ఉత్సవాన్ని నిర్లక్ష్యం చేసిన అధికారులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు. తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.



## వీరనారి చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన..... రజక ఉద్యమ నాయకుడు కొన్నే సంపత్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 26....తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద గల చాకలి ఐలమ్మ విగ్ర హానికి కి బిజెపి రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొన్నే సంపత్ మాట్లాడుతూ గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు. పంజగారి ఆంజనేయులు, పెద్దాపురం కుమారస్వామి, రాష్ట్ర మహిళా నాయకురాలు కొలుకులపల్లి రాధిక, సట్ల అంజలి, రేవల్లి నరేష్, సత్యనారాయణ, శంకర్, రాజు, గణేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## డిండి లో 108 అత్యవసర నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్

డిండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 108 అత్యవసర నూతన అంబులెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి 108 అత్యవసర అంబులెన్స్ సేవలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈసందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యత,తక్షణ వైద్య సేవలకు 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. పేద ప్రజల ఆరోగ్య సేవలకు అత్యవసర వాహన సేవలు అవసరమన్నారు. ప్రజలందరూ 108 సేవలు వినియోగించాలన్నారు. 108 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడలో గాంధీ జయంతి నుండి ప్లాస్టిక్ కవర్స్ కనిపిస్తే కఠిన చర్యలు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ సెప్టెంబర్ 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గత కొద్ది రోజుల క్రితం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రకటించిన నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకటించిన ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకుప్లాస్టిక్ కవర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపేనీ యాజమాన్యం, ప్లాస్టిక్ కవర్స్ హోల్ సేల్ రిటైల్ అమ్మకందారుల సమావేశం గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ పూర్తిగా నియంత్రించాలంటే మీ పాత్ర చాలా కీలకమన్నారు. హానికలిగించే కవర్స్ వాడకం తగ్గాలంటే వాటి అమ్మకం తగ్గించాలన్నారు. అలాగే వాటి స్థానంలో పర్యావరణానికి హాని కలగకుండా భూమిలో సులువుగా కరిగిపోయే కంపోస్టబుల్ కవర్లు తయారీ, అమ్మకాలు చేయడం వలన పూర్తిగా హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ కి చెక్ పెట్టగలమని సూచించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు ఎక్కడ జరిగినా వరిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబర్ 2 నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలో కేవలం కంపోస్టబుల్ కవర్స్ మాత్రమే కనిపించాలన్నారు. హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ ఏ వ్యాపారి అమ్మినా కొన్నా వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి

దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి అధ్యక్షుడు ఎన్ వి టీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి జోహార్లు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన వీరనారిని, దొరల రజాకార్ల అరాచకాలను సవాల్ చేసి మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన వీరనారాయణ, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాతని, సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అలాంటి మహనీయులని దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారిని మరవరాదని వారి ఆశయ సాధనకై యువత ముందుండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, కలీం, తాళ్ల సురేష్, సత్యం, బుడిగా వెంకటేష్, వల్లమళ్ల ఆంజనేయులు, వంగూరు వెంకటేశ్వర్లు, సతీష్ గౌడ్, రమావత్ లక్ష్మణ్, షాబాన్, జనార్దన్ రెడ్డి, డాన్స్ మాస్టర్ జగన్, రాజకుమార్, ప్రవీణ్, చక్రపాణి, శ్రీకాంత్, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్:

దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ :తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొని ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ....భూస్వాములపై గర్జించిన సివంగి%-%చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు.తెలంగాణ వీరవనిత,ఆధునిక సమాజ స్థాపనకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,దేశ్ ముఖ్,రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన ధీశాలి, తెలంగాణ రైతాంగ విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు అని గుర్తు చేశారు.ఆధిపత్య వాదం ఎక్కు పెట్టిన ఆయుధం, అన్యాయాన్ని నిలదీసిన వీరవనిత, వివక్షత పై చైతన్య పోరాడిన యోధురాలు అని ఆయన తెలిపారు.దొరతనము ఎదిరించి వీరత్వం, భూస్వాములపై గర్జించిన సివంగి అని కొనియాడారు.ఆకలికి అతి చేరువైన చాకలి కులంలో పుట్టి చీమల శతక చేతి వృత్తి దారులు అరిగొస పడుతున్న కాలంలో భూస్వాములు పటేళ్లు పట్వారీల కాళ్ల కింద నలిగిపోతున్న వర్గాల కు పోరాట మార్గం చూపిన ఆశాదీపం అని,ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆడ పిల్లల మీద అత్యాచారాలను ప్రతిఘటించాలని అన్నారు.ప్రతి ఆడబిడ్డ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను గ్రంథాలయాల్లో పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మండల అధ్యక్షుడు రమావత్ తులిసిరాం,బిఆర్ఎస్ నాయకులు నాగవారం ప్రభాకర్ రావు,ఇలియాస్ పటేల్,బాబా, చంద్రమౌళి,జనిబాబ,అఫ్రోజ్,గందూరి లక్ష్మణ్, జమిర్ బాబా,జూలూరు రమేష్ గౌడ్,నజీర్,లెండల లక్ష్మీకాంత్, మహ్మద్ షదబ్,గుండాల వెంకట్, శ్రీను,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంకు సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 26 ....తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో ఎమ్మెల్సీ కోదండరాం కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పలువురు టీచర్లు కోదండరాం ను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ జి. హరగోపాల్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సయ్యదా తలత్ సుల్తానా, తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ మల్లేశం ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ యూనివర్సిటీలలో పనిచేసే పార్ట్ టైం టీచర్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు. యూనివర్సిటీలలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండనే ఉండరని గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసి ఉన్న ఖాళీలను భర్తీ చేస్తారని అందరం ఆశపడ్డామని అన్నారు. కానీ కాంట్రాక్టు లెక్చరర్లకు బదులు పార్ట్ టైం లెక్చరర్ లను భర్తీ చేయడం ప్రారంభించిందని అన్నారు. యూనివర్సిటీలు నడుస్తున్నాయంటే అది కేవలం కాంట్రాక్టు, పార్ట్ టైం టీచర్ల వల్లనే అని అన్నారు. పార్ట్ టైం టీచర్లకు వచ్చే జీతాలు కూడా చాలా తక్కువన్నారు.



చాలీచాలని జీతాలతో పార్ట్ టైం టీచర్లు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్ట్ టైం టీచర్ల సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 13 యూనివర్సిటీల పార్ట్ టైం అధ్యాపకులు వందలాదిగా పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ :చింతపల్లి మండల పరిధిలోని కుర్మెడు గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న 68వ ఎస్ జి ఎఫ్ దేవరకొండ డివిజన్ స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు.క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రంలో నిర్వహించే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం యువతను ప్రోత్సహించేందుకు త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా రంగ అభివృద్ధిపై విధివిధానాలను రూపొందించనున్నట్లు తెలిపారు.దేవరకొండ క్రీడల అభివృద్ధి కోసం చర్యలు చేపడతామని వెల్లడించారు. మండలాల్లో మినీ స్టేడియాల నిర్మాణంపై యోచిస్తున్నట్లు తెలిపారు. అనంతరం



క్రీడలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మాకొద్దు మహాప్రభో

**నేరేడు గోమ్ము ఆదర్శ పాఠశాలలో ధర్నా చేపట్టిన విద్యార్థులు**

**తమ పాత ప్రిన్సిపాల్ ను మళ్లీ కొనసాగించాలని ధర్నా**

**ప్రస్తుత ప్రిన్సిపల్ పై అసహనం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**

**విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ పై విద్యార్థుల ఆరోపణ**



నేరేడు గోమ్ము సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులను బదిలీపై వారు విధులు నిర్వహించే చోటు నుండి వేరొక చోటికి బదిలీ చేయడంపై విద్యార్థులు తమకు మంచి ఉన్నత విద్యను అందించి మెరుగైన ఫలితాల కోసం నిరంతరం శ్రమించి పాఠశాలను మరింత ఉన్నతంగా ఉంచారని తమ ప్రిన్సిపల్ తిరిగి తమ పాఠశాలలోనే విధులు నిర్వహించాలని నేరడు గోమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో తరగతులను బహిష్కరించి ధర్నా చేపట్టిన సంఘటన గురువారం నాడు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పాఠశాలలో గత తొమ్మిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులతో మమేకంగా ఉంటూ విద్యార్థుల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుజాత. ప్రస్తుత ఆమె బదిలీపై దేవరకొండ లో పెంచికల్పాడు మోడల్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్నారు. బదిలీపై మండల కేంద్రంలో విచ్చేసిన నేనావత్ లాలు నాయక్ బాధ్యతలు చేపట్టగా ఆయన బాధ్యతలు



చేపట్టిన వారం రోజుల్లోనే విద్యార్థులు ప్రస్తుత ప్రిన్సిపాల్ లాలూ నాయక్ మాకొద్దు విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడచిన వారం పది రోజులలో పాఠశాలలో విద్యార్థులు రెండు మూడుసార్లు తరగతి గదులను బహిష్కరించి మా ప్రిన్సిపాల్ మళ్లీ తమ పాఠశాల కి రావాలంటే నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ పట్ల పాఠశాల విద్యార్థులు తమతో మమేకంగా లేరు అంటూ వారిష్టానుసారంగా ఉంటున్నారంటూ, విద్యార్థుల పట్ల చొరవ తీసుకోవడం లేదని మొక్కుబడిగా విద్యార్థులతో ఉంటున్నారని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు తమ ప్రిన్సిపాల్ కోసం డివిజన్ స్థాయిలో జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులకు ఈ సమాచారాన్ని తెలియపరిచే వరకు ఈ ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రస్తుతం పని చేస్తున్న ప్రిన్సిపల్ నాకొద్దు మహాప్రభు అంటూ ఉన్నత విద్యాధికారులను వేడుకుంటున్నారు. ఈ సంఘటన ఇలానే జటిలమైతే విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుత ప్రిన్సిపాల్ ను విద్యార్థులకు ఎంత సర్ది చెప్పినా వినయ్ ఆలోచనలు విద్యార్థులు లేకపోవడమే కాకుండా కనీసం ప్రిన్సిపల్ విద్యార్థులకు సర్ది చెప్పలేకపోవడం గమనార్హం.విద్యార్థులు ప్రస్తుత ప్రిన్సిపాల్ పై ఆరోపణలు చేస్తూ వారిష్టానుసారంగా పాఠశాలకు రావడం విద్యార్థుల చదువుల పట్ల ఆసక్తి చూపకపోవడం పట్ల విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా తమ ప్రిన్సిపల్ తమకు కావాలంటూ విద్యార్థులు రాబోవు రోజులలో రోడ్డెక్కి పరిస్థితిలో లేకపోలేదు. తమ అందరి మాటగా విద్యార్థులు తమ ప్రిన్సిపల్ కోసం నిరంతరం ధర్నా చేపట్టే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని విద్యార్థులు తెలియజేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ :భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద "వీరనారి చాకలి ఐలమ్మ" విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే లినేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని రజక సంఘం వారు శాలువాతో సత్కరించారు.గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు.మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి చాకలి ఐలమ్మ పేరును కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కల్పించామని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్,వైస్ చైర్మన్ రాహత్ అలీ,మాజి ఎంపీపీ జాని యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,సీనియర్ రుక్మా రెడ్డి, నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,సిరాందాస్ కృష్ణయ్య,కౌన్సిలర్లు పున్నబోయిన



సైదులు,శ్రీను, రైస్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, అశోక్ గౌడ్,ముక్కురోజు రాజు, సాయి రాథోడ్,దుబ్బ చరణ్,మాజి సర్పంచ్ తుల్చ నాయక్,మాజి ఉప సర్పంచ్ మహేందర్,భరత్, వైయస్ కరుణాకర్, రజక సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యేశ్వరీనగర్ బస్తి లో ప్రభుత్వ ఆసుపత్రి కోసం స్థలాన్ని కేటాయించాలని మంత్రి దామోదర రాజనర్సింహా కు కాంగ్రెస్ శ్రేణుల విజ్ఞప్తి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 26... ఉస్మానియా యూనివర్సిటీ సమీపంలో ఉన్న మానికేశ్వరి నగర్ బస్తి లో ప్రభుత్వ ఆసుపత్రి కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేశారు. గాంధీభవన్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. అనంతరం బస్తీలో నెలకొన్న వివిధ సమస్యలపై ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహకు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సర్వే నెం. 169, వడ్డెర బస్తీ ఓయు క్యాంపస్ (పాత జమిస్తాన్పుర్ గ్రామ శివారు) పరిధిలోని మాణికేశ్వరినగర్ కమాన్ పక్కన ఉన్న ఓయూ స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ బస్తీలో 16వేల ఓటర్లు, 40 వేల జనాభా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు కనీసం అర్బన్ హెల్త్ హాస్పిటల్ కూడా లేనందున అట్టి స్థలమును ఆసుపత్రికి మరియు ఇతర కనీస అవసరాలకు గతంలో ఓయు అడ్మినిస్ట్రేషన్ వితరణను అనుసరించి అట్టి స్థలాన్ని శాశ్వత కేటాయింపు మరియు హాస్పిటల్ కోసం నిధులు



మంజూరు చేయించుట కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ లాజరస్ నాయకులు అమూల్య శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి, గండికోట వెంకటేష్, లింగయ్య, జైదీప్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.